# కోరమీసాలు

— పంతుల విశ్వనాధ కవిరాజు

"ఆడదానికి కోరమీసాలంటే అంత పరవశమా!" అనుకుంటూ తన కత్తిరించని పదును చేసిన మీసాలరిక్త స్థానంలోని కూటీ ముల్లు గుచ్చుకొంటున్నట్లు తడువుకొంటూ, రామువర్మ ఆలోచిస్తున్నాడు.

వర్మ కోపానికి యీవేళ అంతే కనబడదు. ఈ రేషనింగు యుగంలో కూడా అతడి మనస్సు అంతగా మండిపోతున్నది. శరీరానికి చిచ్చు అంటుకున్నదేమో అనిపిస్తోంది. తొంభైయేళ్ల తొక్కుచేతులు వణికినట్లు, ఆపాదమస్తకము వర్మకు వణుకూ ప్రారంభించింది. దీపావళినాటి చిచ్చుబుడ్డిలాగ అతడి కళ్లు విస్ఫులింగాలు కక్కుతున్నాయి. కాని యింత జరిగినా, అతని సులోచనాల అద్దాలు సురక్షితంగానే ఉన్నాయి.

ఈ మహాక్రోధాని కంతకీ కేవలం ఓ ఫొటోగ్రాఫ్! అది అతని చేతుల కంటుకుపోయింది. లేకుంటేనో! మామూలుప్రకారం వర్మ మహాశయుడు మాసిన గెడ్డాం, మీసం గొరుక్కోండికి 'క్షురకర్మసామాను' కోసరం వెతకటాని కారంభించటం, ఆసందట్లో క్రమ క్రమంగా భాగ్యామణిగారి "బొట్టుపెట్టె" లోకి చేతులు పోనడం జరిగింది. కేవలం బహుస్వల్ప ఛాయా చిత్రమే చేతబడింది!

కేవలం వో చిన్న ఫొటో దొరికినంత మాత్రం చేతనే ఎవరికైనా చతుస్సముద్రాలూ ఏకం చేసే క్రోధం సంక్షోభించి, కూర్చుంటుందా? ఆఫొటో ఏంరహస్య మాట్లాడింది కనక! ఇంతకీ ఆఫొటోలో తనయిల్లాలు ఇంకో పురుషునితో వినోదాలు చిత్తగిస్తున్నట్లు స్పష్టపడుతోంది. మరేం! ఇదే వర్మగారు స్మృతితప్పిన క్రోధ పరవశులవటానికి కారణం! ఇంతకన్నా యింకేకారణం గొప్పదై వుంటుంది! పటపటా పళ్లు కొరుకుతూ, 'ఇంతగా యీ ఫొటో జాగ్రత్తగా వుంచుకోటానికి యిదే కారణం'' అనుకొంటూ వో దీర్ఘనిశ్వాసం వొదిలేడు.

అసలు సంగతి: వర్మగారికి పెళ్లి కాక పూర్వం- అంటే ఆఫొటోగ్రాఫులో వున్న బొమ్మ శ్రీమతి వర్మగారు కాకపూర్వం, కాలేజీలో చదువుకొనే అవస్థలోది ఆఫొటో! మనదేశంలో ప్రతీ పెళ్లిఅయిన మగపురుగూ సాధారణంగా తనభార్య బాల్యావస్థనుంచీ పతివ్రతే-మాటల్లో, చేతల్లో చూపుల్లో కూడా అయివుండాలనీ ఆశిస్తాడు. అవివాహితగా ఉన్నప్పుడుకూడా, ఎవడుభర్త అవుతాడో వూహించ లేనప్పుడు కూడా, ఎప్పుడో కాబోయే భర్తగారికి తన భార్యశీలంపై అంత అధికారం అన్నమాట. తనసంగతి వేరేలెండి!

వర్మగారు ఫొటోవేపు వో సారిచూట్టం పళ్లు కొరకటం, మళ్లోసారి కొరకటం ఫొటో వేపోసారి చూడటం చేస్తున్నాడు. అందులో తనభార్య చేయిపట్టుకొని వొక యువకుడు ఆమెదగ్గరగా నిలబడి, ఒకరిచేయి వొకరు లాగికొంటూ 'వొప్పులకుప్పలు' ఆడుకొంటున్నట్లు అంటే స్పష్టమైనభావంలో శృంగార నాట్యభంగిమలో ఉంది. ఆ యువకునిరూపు ఫొటోలో స్పష్టముగా కనబడక సగం స్వరూపమే నడుముప్రక్క వొరగనిలిచి వున్నట్లు కనబడుతోంది కాని సగం కోరమీసం మాత్రం విస్పష్టమే అవుతోంది. వాని తలమీద పెద్ద పాగావుంది. దానిబట్టి వాడు వో రాజకుమారుడిమల్లే గోచరిస్తున్నాడు. ఇదే కాకుండా శ్రీమతి వర్మరూపురేఖలు, ముఖవర్చస్సూ అనుమానాన్ని బలపరుస్తూ 'ఆమే' అని చక్కనిపోలిక తెలుస్తోంది.

ఇంకా సందేహం తీర్చుకోకపోవటం మంచిది కాదేమో అని తనదగ్గరవున్న ''ఫొటోసంచిక'' అంతా తిరగేసి తన వివాహానికి పూర్వం, పిమ్మటా ఆవిడగారి ఫొటోలు రెండు మూడుంటే వాటిని యీఫొటోతో టాలీచేసి, తీయిపారవేసి చూస్తే ఆ కోరమీసాల యువకుడితో సల్లాపాలాడే ఆమె మరెవ్వరూ కాదు, తప్పక తన దేవేరిగారే అని తెలిసిపోయింది.

వర్మ మహాశయుని రక్తంవేడెక్కి పోయి కుతకుత లాడజొచ్చింది. కాని ఆ కోపంతాలూకు ప్రాభవావేశాలు ఎవరిమీద చూపిస్తాడు! ఆవిడ పుట్టింట వుందిగదా ఆక్షణంలో, ఓ విధంగా యిదీ వో మేలుకే, లేకుంటే యీ కోపం యేరూపంలో పరిణమించేదో! కోపం ముందు వెనుక లాలోచించదే!

రామువర్మ వివాహం అయి యేళ్లూ పూళ్లూ కాలేదు. ఇంకా మధుపర్కాల పసుపు వాకలి కారానికి వరలనేలేదు అందులోనూ యీ వర్మ దంపతుల మధ్య అగాధమైన ప్రేమఉంది. వాళ్ళుప్రేమించే వివాహం చేసుకొన్నారు. ఇంతలోనే వర్మ హృదయంలో యీలాంటి సంశయం రేకెత్తడం విచారింపవలసిన విషయంగదూ! నేటిదాకా వారిప్రేమయాత్రలో ఎలాటి పరిణామం సంభవించలేదు. ఇంకేలాటివీ వారు సరుకూచేయలేదు. వాళ్లు నిజంగా ప్రేమాంధులే యిన్నాళ్లూ, అయితే వర్మకళ్లు విడ్డాయిప్పుడు.

అలాఉంటూ వుంటూ, ఆలోచనలలో తేలిపోయి విచారిస్తూ ఉంటుంటూ, ఉంటూ విచారిస్తూ ఉన్నాడు. అట్లా చూస్తోనే ఉన్నాడు ఫొటోని. తరుచు తరుచు దేవిగారు పుట్టినింటికి వెంచేయడం యిందుకేనా', అందులో, యేదో మోసంఉండి తీరుతుందని తుదకు నిశ్చయించుకొన్నాడు. ఒక్క తన శ్రీమతిగారేగాదు, నేటికాలపు చీరగట్టిన చిన్నారులందరూ అంతే రోజుకి యిరవైనాల్గు సార్లేనా మొగానికి పౌడరు అద్దుకొంటారు. పైశరీరం పైమల్లే అంతరంగం గోడలకు గూడా పౌడరు పూసుకుంటారా? అంటూ అనేక విధాల దీర్ఘాలోచనలతో వర్మఉంటున్నాడే గాని చేతికి అంటివున్న ఆఫొటోవైపు మీదు మిక్కిలి అందులో నవ్వు పువ్వులు రిమ్మతూన్న శ్రీమతిగారి కటాక్ష నిరీక్షణాల వంక చూసాడో పట్టరాని ఉక్రోషం, శరీరంపైన ఉండే శతకోటి రంధ్రాలనుంచీ పొగలుగ్రక్కుతున్నది. అతని హృదయంలోని అనుమానాన్ని యింకా దృఢపరుస్తున్నది.

ఓసారి యీపాపభూయిష్టమైన లోకాన్ని మరి చూడకుండా కొద్దిపాటివిషం తీసుకొంటే

(తరవాయి 22 వ పేజీ)

## కోరమీసాలు

(11 వ పేజీ తరువాయి)

బొవ్వుణ్ణోమోనని వర్మ తలచాడే కాని యీ కుస్త్రం, యీ కుళ్లు అంతా బయటపెట్టి అవసర ముంటే అప్పుడే చెయ్యొచ్చునని తన్నుతాను మందలించుకొన్నాడు. ఈ భయంకరమైన ఛాయాపటంతో వర్మ తన పెద్దన్న గదిలోకి ఎలాగో ప్రవేశించేడు. ఆయనగారు తమ్ముని అభిప్రాయంతో ఏకీభవిస్తూ - "తమ్ముడూ, యిటువంటిది ముదరనీయరాదు అయిందేదో అయింది, అనంతా మరదలు చిన్నతనపు చేష్టలు క్షమించరా" అని మందలించేడు. వదినగారు కూడా ఊరుకుండా, "పసికూనప్పుడు చేసే చేష్టలన్నీ పెద్దయాక నట్టింపుకి తేవచ్చునా, అదికాకుండా, ప్రస్తుతం భర్తే పరదైవంగా నమ్ముకొని సేవిస్తూ చెల్లెలుంది. పెళ్లయిన దగ్గరనుంచీ నా కళ్లారా చూస్తున్నాను గదా! నిత్యం నీధ్యానంలోనే కాలంపుచ్చుతోంది. నీవు ఆఫీసుకివెళ్లి తిరిగివచ్చే పర్యంతం, పాపం, నిశ్చేష్టయి వెర్రిదాన్లా వుంటుంది" అంటూ యేదో చేటభారతం అంత సోది వొలకపోసింది. దాంతో వర్మకి మరీవొళ్లు మండుకుపోయింది. "ఇవన్నీ పైకబుర్లే, వదినా, ఏనుగు దంతాలు నమలటానికి, ప్రదర్శింపటానికి, యింకా దేనికో వుపయోగిస్తాయిసుమా," అన్నాడు

"అయితే, గతజలసేతు బంధనంవల్లలాభం?"

లోపలిక్రోధం మరిగి మరిగి బైటపడేందుకి మార్గంలేక నీరు నీరై కళ్లనిండా కమ్మేయి "వదినా; ఇప్పట్లో నేను మహాపాపిష్టి వాణ్ణి సుమా" అన్నాడు వర్మ. "ఛీ మగవాడివై కళ్ళనీళ్ళు పెట్టుకొంటున్నావా? పిచ్చివాడా నీకెందుకీ నిరాశ? ఏ కోరమీసాలవాడి వల్లనో కుంటి మీసాలవాడి మూలాన నీకొచ్చే ప్రమాదం ఏమీ లేదు. మనింటికి చేరింది మొదలు నువ్వే దాని ఆశాభిమానాలు" అన్నది వదిన. ఆఫీసువేళ అతిక్రమించటం, మాసిన గెడ్డం మాట మరిచిపోయి వర్మ వేంచేయుటయు జరిగింది. ఇంత అల్లరికి కారణభూతమైన ఆ మాసిన గడ్డం మాట మరి జ్ఞప్తి పథంలోకే రాలేదు కోరమీసాల మీదున్న అసూయ వల్ల. ఏకగానందం కోసం గడ్డం మాయకుండా ఉంచుకొనేవాడో, వాళ్ళ మోసం చేసినప్పుడు కత్తి రక్కులతో యింకా బాధించడమెందుకు? పెరగనీ; వదిన గారి అరుపులు సరుకు చేయకుండానే చెరాచెరా వెళ్ళేడు అన్నప్రాసం చేసుకోకుండా కూడా.

వర్మ బంగళా యిలా దాటేడో లేదో కచేరీ గేటు దగ్గర పారేసింది మోటారు కారు. ఆఫీసులో వున్న గుమాస్తాలందరు ఎప్పుడూ సరదాగా సజీవంగా ఉండే అతని మొగంలో యేదో మార్పు పసిగట్టేశారు. వాళ్ళకేం తెల్సు మాసిన గడ్డం సాఫు చేసుకొందికి సేఫ్టీ రేజరు వెతుక్కుంటే ఇంత పని జరిగిందని! నలుగురు లోనూ గుసగుసలు ప్రారంభమయ్యాయి తన క్రింది గుమాస్తాలు అంటే వర్మకెంతో ఆపరాభిమానాలు. ఎప్పుడు ముఖంలో నవ్వు చిందులాడుతుంటుంది. ఈశ్వరుని దయ వల్ల ఆ రోజు చల్లగా నడుస్తే చాలని వేయి దేవుళ్ళకు మొక్కుకొంటున్నారు లేకపోతే చాకలి కోపం గాడిదకి కర్ర సంబరం ఒహరు కూడా వర్మ గారిని సమీపించలేకపోతున్నారు.

వర్మ నేడు కచేరీలో చాలా పనిచేసేనేడు! టేబిల్ మీదున్న సిరాబుడ్డిని పరధ్యానంలో గిరవాటు వేసాడు. బంకచిప్ప పడతోసేడు. పక్కగావున్న చన్నీటికూజా బద్దలు కొట్టాడు. వ్రాసిన నాలుగు ముక్కలుమీద తన సంతకాల పరంపరతో నింపేడు. చెత్తబుట్ట పూరించేడు.

అత్తవారింటికి భార్యను 'వెంటనే రమ్మని' తంతి పంపించేడు.

తంతి అంది శ్రీమతి వర్మ స్తంభించిపోయింది. "మరేమీ జబ్బు లేదుగదా! వచ్చిందేయీ వాళ యెంతో దూరంలేదే, యెన్నాళ్లో కాలేదే, ఇంతలోనే పిలుపా! ఎడమకన్ను అదురుతున్నదే! అశుభం జరగదే."

మరది వర్మ ఉపవాసంతో కృశించిపోయి ఎన్నాళ్ళనుంచో జబ్బు పడిపోయిన వాడిలా నీరసించిపోయాడుగదా' అని ఆ వదినగారి చింతకి అంతులేనేలేదు. వర్మగారి ధర్మపత్ని గాభరాతో అత్తవారింటికి రెండో రైల్లో పరుగెత్తు కొచ్చింది. గుమ్మం సమీపించేసరికి తోటమాలి పోలిగాడు స్తంభానికి నడ్డి చేర్చేసి ఎగురుగా పాలగచ్చు నేలమీద పొగాకు కాడలు సరిచేసి చుట్ట సరిచేసుకొంటున్నాడు.

అతివేగిరం, ఎవరితోనూ మాటామంతీ లేకుండా భర్త, వున్న గదిలో ప్రవేశించింది శ్రీమతివర్మ వెంట వెంటనే యింటి పెద్ద కోడలుకూడా అనుసరిస్తూ 'పసివాణ్ణింత అల్లరిపాలు చేస్తావా?' అంది. శ్రీమతి వర్మకేం అర్థంకాలేదు. పసివాడెవరు? అల్లరిపాలేమిటి? ఇంతకీ చీకటినేగదా ప్రయాణమయింది? వర్మ మేలుకొనే పరుండివున్నాడు. తప్పక ఏదో అయిందనుకొంది. అయితే యెడమకన్నెందుకు అదరటం! అది మంచికే కదా! మరి ఇదంతా యేమిటి? ఆమె ముఖంలో అనేక భావాలు, అనేక అపోహాలు విస్ఫుట మవుతున్నాయి. ఉంటే ఆ యింట్లో ఎవరో వర్మో శ్రీయో, శ్రీమతో — ఉంచేటట్టు వాతావరణం గంభీరంగా ఉంది ఆ వర్మ హృదయంలో ఆ ఛాయాపటంలోని యువకుని కోరమీసాలు ఏదుబందికొయ్యల్లా గ్రుచ్చుకొంటున్నాయి.

'హిందూధర్మశాస్త్రంలో వివాహానికి విడాకుల పట్టువుంటే' అని నెమ్మదిగా శ్రీవారి నోటినుండి నాలుగు ముక్కలు వినరావటంతోనే శ్రీమతిగారికి స్వర్గమునుండి పాతాళానికి పడదోసినట్లయింది. తత్క్షణం వర్మ తలగడక్రింద చెయ్యి జొనిపి, ఫొటోగ్రాపు పైకి తీసి, ఊలుకూ పలుకూ లేకుండా ఆవిడచేతికి అందించేసేడు.

అంతా నిశ్శబ్దం.

శ్రీమతికి, ఫోటో చూసే చూడటంతోనే నో అమాయకపు నవ్వు వచ్చింది అమాంతంగా "ఈ చిత్రపటం నన్ను శంకింపచేసిందా!" అంది. వర్మ మహాశయుడు రెండోపక్కకు తిరిగిపోయాడు అంతతో వూరుకోక "నా కతనంటే ఆశ కూడాను" అందికూడాను, చేతి వ్రేలితో కోరమీసంమీద రాస్తూ. ఇహ వర్మ వదినగారికి వుండబట్టిందికాదు. "వాడే నా కంటబడితే ఆ మీసాలూ వదిలేను" అంది యెక్కడలేని చీదరింపుతో. "అయితే, అయిన్నే సప్పిద్దును గాని యింకా ఆ మీసాలున్నాయో లేవో!" అంటూ జవాబిచ్చింది శ్రీమతి వర్మ, పట్టలేని ముచ్చటయిన నవ్వుతో. వో విచిత్రమైన ముద్దయిన ఛలితో భర్తవంక చూస్తూ.

"నేటి భర్తలుకూడా వింత మనుష్యులే! వారి ప్రవర్తనలు ఎలావున్నా, భార్యలు

(తరువాయి 24 వ పేజీ)

లసినవి సహా లక్షపనులుంటాయి చేస్తున్నది. సర్కారు కొలువాయె, ఇంటా బయటా ఎన్నో కార్యాలు నిర్వాకం చెయ్యాలాయెను. ఎపుడింటికి వస్తే దీనికెందుకు యీ పేచుపెత్తనం? అకాసేపూ అయ్యగారికీ అమ్మగారికీ ఎడమొలం, పెడమొగం. ఇంతకీ తనను సిని మాకు తీసికెళ్ళ లేదనేగా దానిఏడుపు!

పిల్ల కట్టుతప్పి కూర్చుందా! లేపో ఎల్లుండో అల్లుడిని తీసుకు రావాలికదా! ఆడది ఆవిషయం మొగాడిలో అనకపోతే మొగాడికేం తెలుస్తాయి యీ ఆడవాళ్ళ గొడవలు.

ఇన్నీ చూస్తూవుండే కంటె ఊరిపోసుకొంటే బాగుండు అనిపిస్తోంది ఇంటిగుట్టూ రోగం ట్టూ అన్నారు, ఎవరితో చెప్ప ఏం లాభంటే!

- ఈ నరకకూపంలో ఎన్నాళ్ళు వేగాలిరా వెంకటరమణా! 15 b1 15 b1

## కోరమీసాలు

(22 వ పేజీ తరువాయి)

మాత్రం స్నేహితురాండ్రతోని, చెలికత్తెలతోనూ తిరగరాదు, సరదాగా ఉండరాదని; అంతేనా'' అంది నవ్వుతూ మళ్ళీ నవ్వుతూనే కథ యిలా పూర్తిచేసింది. ఈ ఫోటో మేము, కాలేజీలో నాటకం ఆడిననాటి రోజులది. ఇందులో నేను రాజ కుమార్తెను. మా సరళపిన్ని రాజకుమారుడున్నూ "ఆవిడికి నీ ఫోటో యింత చేసిందని వ్రాస్తానులెండి" అని అమాంతంగా ఆమె చేతుల్లోంచి ఫోటో ఊడలెరికి, ఆ వొదినగారు మీసాలరాయుడు ఫోటోనుచూసి, తెల్లబోతూ, "అయ్యో, మరదీ, కళ్ళులోడుండి మోసపోయావా? ఎంత మతిమాలినవాడివి!'' అంది.

వర్మమహాశయుడు ఏదో పనివున్నట్లు తటాలున బయటకు నడక సాగించేడు.

ఈ అర్జెంటు తంతివార్త తెలిసి అల్లుడి కేమయిందో అని పిన్నత్త సరళకూడా సమయానికే వస్తూ అతని కెదురై "ఏమయింది?" అంది. ఇటు శ్రీమతి. అటు కోరమీసాల పిన్నత్తగారు. అయితే యిప్పుడు మీసాలున్నవో, లేవో!

అంతా ప్రశాంతం.

# "శలవు - శలవు"

శలవు, జగన్మాతా, శలవు, శలవు,
సూర్య చంద్రుల్లా - స్థిరంగా,
చుక్కల్లా - చిరకాలం
ఆరోగ్య, ఐశ్వర్యాల తో,
తులతూగుతూ, బ్రతకాలని,
"భ్రమించా" "భ్రాంతించా" —
చిన్ననాడు,

"కుహూ," "కుహూ'' -
కోయిల పాటలు.
పాడించేయి పసందు పాటలు.
శరత్కాలపు చంద్రుని చూపులు.
ఆడించేయి అందాల ఆటలు.
ముద్దులమితారి మధుర మాటలు
మేనునే మైమర పించాయి —
స్వర్గాన్నే సృష్టించాయి.
క్షణాలో కరువయ్యాయి-
యవ్వనపు రోజులు,
శలవమ్మా - జగన్మాతా -
శలవు - శలవు.

జీవించే - ఆశించుచు,
జయించుచు నిరాశను,
చాలీ చాలని జీతాలతో,
ఇంటిదానిని, ఈసడింపులతో,
పిల్ల జల్లల పట్టుదలలు,
పెంకితనాల తో—

అడ్డంకుల ఆవలకు ద్రోలుచు,
కదలించా - కర్మచారిగా -
గృహస్థాశ్రమం,
శలవమ్మా - జగన్మాతా -
శలవు, శలవు.

భయపడుచున్నది -
బొందిలో ప్రాణం,
అలము కొనుచున్నది —
నిబిడ నిబిడాంధకారము,
అంతమగు చున్నది "జ్యోతి"—
"అంతర్ జ్యోతి,"
మూలుగుచున్న ముసలిప్రాణం
"తుదిపలుకు" పాడింది.
అమ్మా - జగన్మాతా -
శలవు, శలవు.

"సకల కల్యాణము,
నిరంతర లక్ష్మీనివాసము,
పరమ పావనము,
పరమేశ్వర పాదయుగళంబుల
పొందకు పయనమై పోయెద—''
శలవమ్మా - జగన్మాతా -
శలవు, శలవు.

రచన: వి విశ్వనాధం